ప్రజా ప్రతినిధుల్లారా స్పందించండి

- 'అగ్రి'యాజమాన్య మోసాలపై ప్రశ్నించండి
- బాధితుల కన్నీళ్లు తుడవండి
- రౌండ్ టేబుల్ సమావేశంలో ముప్పాళ్ళ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ప్రజా ప్రతినిధుల్లారా స్పందించండి, అగ్రిగోల్డ్ యాజమాన్యం మోసాలపై ప్రశ్నించండి, బాధితుల కన్నీళ్లు తుడవండి అంటూ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు రౌండ్ టేబుల్ సమావేశం సాక్షిగా ప్రజాప్రతినిధులను అభ్యర్థించారు. జిల్లా కేంద్రంలో రోటరీ సమావేశ మందిరంలో శనివారం జరిగిన అగ్రిగోల్డ్ బాధితుకు సత్వరమే డిపాజిట్లు చెల్లించి ఆర్థిక, మానసిక ఒత్తిడి నుంచి రక్షించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ. గత ఎన్నికల హామీలు భాగంగా అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో చొరవ చూపుతానని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి అయిన జగన్ మోహన్ రెడ్డి నేటికీ అగ్రి బాధితులకు న్యాయం చేయలేదని అన్నారు. గత టిడిపిలో 183 మంది అగ్ని ఏజెంట్లు చనిపోతే 142 మందికి ఐదేసి లక్షలు చొప్పున ఎక్స్ గ్రేషియా ఇచ్చారని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 643 మంది అగ్రి ఏజెంట్లు చనిపోతే నేటికీ రూపాయి కూడా చెల్లించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చనిపోయిన అగ్రి బాధితులకు ఎక్స్గ్రేషియా పువ్వుల్లో పెట్టి ఇంటికి పంపిస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి హామీ నిలబెట్టుకోలేక పోయారని ఆరోపించారు. ప్రైవేట్ కంపెనీలో పెట్టుబడులు పెట్టి చనిపోయిన మృతులకు ఎక్స్గ్రేషియా ఇప్పించిన ఘనత అగ్రి గోల్డ్ అసోసియేషన్ కి దక్కుతుందన్నారు. మొదటి బడ్జెట్లో 1183 కోట్లు అగ్రి బాధితులకు కేటాయించిన ప్రభుత్వం 906 కోట్లు మాత్రమే చెల్లించిందని దీనిపై మాట్లాడ దానికి అనేక సార్లు ముఖ్యమంత్రిని అపాయింట్మెంట్ కోరగా ఇవ్వలేదని, అగ్రిగోల్డ్ యాజమాన్యానికి మాత్రం 19 సార్లు అపాయింట్మెంట్ అవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. అటాచ్ చేసిన ఆస్తులు సైతం అగ్రిగోల్డ్ యాజమాన్యం అమ్ముకుంటుంటే ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. సమస్య పరిష్కారం కోరుతూ ఈ నెల 24 నుంచి వివిధ రూపాల్లో ప్రభుత్వానికి అగ్రి బాధితులు తమ నిరసనలు తెలిపే విధంగా కార్యచరణ సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 30న జరిగే విజయవాడ ముట్టడి కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అగ్రి బాధితులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా ముందుగా అగ్రి బాధితుల సమస్యలపై సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, సహాయ కార్యదర్శి రాజన దొరబాబు, సిపిఎం నాయకులు ఏ. కోటేశ్వరరావు, టిడిపి నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐ .ఆర్.గంగాధర్, జనసేన నాయకులు దూలం గోపి, బహుజన సమాజ్ వాద్ పార్టీ నాయకులు నూది కొండ మాణిక్యాలరావు, హమ్ హర్ద పార్టీ నాయకులు కొణతాల హరినాద్ బాబు, ప్రజా రాజకీయ వేదిక నుంచి కనిశెట్టి సురేష్ బాబు, ఏఐవైఎఫ్ నాయకులు వీయ్యపు రాజు, వనింద్ర, సిపిఐ నాయకులు చెల్లూరి నాగరాజు, కోరుబిల్లి శంకర్రావు, నరాల శెట్టి సత్యనారాయణ, బిజెపి నాయకులు కర్రీ రాము తదితరులు మాట్లాడారు. జిల్లా అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వైన్ భద్రం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు పాల్గొని ప్రసంగించారు. ఉండగా జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యాలరావు, ఎం. రమణ, సూరిబాబు అధిక సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.

ఆటోలపై ఉన్న పోలీస్ ఈ చలానా రద్దు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఆటోలపై ఉన్న పోలీస్ ఈ చలానా రద్దుచేసి డ్రైవర్ బ్రతుకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ శనివారం స్థానిక చిరంజీవి బస్ స్టాప్ వద్ద శ్రీ నూకంభిక ఆటోసంఘం ఆధ్వర్యంలో డ్రైవర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ కోన. లక్ష్మణ మాట్లాడుతూ. ఆటో డ్రైవర్ మీద ఉన్న పోలీస్ ఈ చలానాలను రద్దుచేసి ఆటో డ్రైవర్ కి జీవన ఉపాధి కల్పించాలని ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలని కార్లు, వ్యాన్లు, లారీలు టాక్స్ లు పెంచుతూ విడుదల చేసిన జీవో నెంబర్ 31 రద్దు చేసి రవాణా రంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘం జిల్లా కో. కన్వీనర్ కోరిబిల్లి. జగదీష్ మాట్లాడుతూ. పెంచిన విద్యుత్తు చార్జీలు వంట గ్యాస్ నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించి డ్రైవర్లకు బ్రతుకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనకాపల్లి ఆటోలకి పార్కింగ్ స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో స్టాండ్ అధ్యక్షులు అన్నం. రమణ,ఆటో కార్మికులు వీ. నాగ సత్యం, భూపతి, సూరిబాబు, కొండబాబు, సత్తిబాబు, శ్రీను, టి. రాజు, గోవింద, అప్పలసత్యం పాల్గొన్నారు.

అప్పన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వరుసగా రెండు రోజుల సెలవులు కావటం, ఇటీవిల జరిగిన గిరి ప్రదక్షిణ చేసి స్వామిని దర్శించ లేనివారు శనివారం దర్శనానికి భక్త జన సంద్రంతో సింహాద్రి తడిసి ముద్దయింది. విఐపి, వివిఐపి ల సిపార్స్ల దర్శనాలతో అధికారులు కొంత మేర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. ఇంచార్జ్ ఈఓ వి.త్రినాథరావు, డి.ఈఓ, డిసి సుజాత ఆదేశాల మేరకు ఈఈ. శ్రీనివాసరాజు, రాంబాబు, ఏ.ఈఓ సూర్య భ్రమరాంబ బృందాలు క్యూలైన్ లో భక్తులు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేశారు.

వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ప్రాజెక్టుల రూపొందించాలి

విశాఖ మేయర్ హరి వెంకటకుమారి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నగరాల్లో వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ప్రాజెక్టులు రూపొందించాలని వాటి వల్లే ఆయా స్థానిక సంస్థల ఆర్థిక అవసరాలపైనా అవి ప్రభావం చూపుతాయని విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరుగుతున్న జీ 20, సదస్సులో భాగంగా ఆమె ప్రసంగించారు. వాతావరణ ప్రాజెక్టుల్ని మదింపు చేసుకునేందుకు, ఆయా ప్రాజెక్టుల్ని అమలు చేసేందుకు కూడా నగరాల సామర్థ్యాన్ని పెంచడమే ప్రస్తుతం మన చేతిలో ఉన్న సవాల్‌గా ఆమె అభివర్ణించారు. ఈ కార్యాచరణ ప్రణాళికలు, ప్రాజె క్టుల్ని అభివృద్ధి చేయడానికి అడ్డంకుల్ని తొలగించడంలో కూడా ఆ వ్యవస్థ సహాయపడు తుందన్నారు. అందుకోసం నిధుల సమకూర్పు కూడా అవసర మేనని మేయర్ అన్నారు. 'క్లయిమేట్ ఫైనాన్స్ ఇంప్లిమెంటేషన్ మెకానిజంను ప్రోత్సహించేందుకు విశాఖ ప్రయత్నాలు చేస్తుందని స్పష్టం చేశారు.

ప్రకృతి వ్యవసాయంలో బీజామృతంతో విత్తనానికి రక్ష

విశాలాంధ్ర - ఆనందపురం : తర్లువాడ గ్రామంలో డ్వాక్రా మహిళలకు ప్రకృతి వ్యవసాయంలో బీజామృతంతో విత్తన శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా అధికారి చక్రవర్తి గారి ఆధ్వర్యంలో డ్వాక్రా సభ్యులకు ప్రకృతి వ్యవసా యంపై పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ బీజమృతంతో విత్తన శుద్ధి చేయడం వలన విత్తనాలు మొలక శాతం పెరుగు తుందని విత్తనం నుండి సంక్రమించే వ్యాధులను 45 రోజులు వరకు రాకుండా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సీసీ జానకి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న మహిళా రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయం చేయాలని సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎంఎ రామారావు ఐసిఆర్పిఎస్ పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగించిన మహానేత దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్, తి.తి.దే చైర్మన్ వై.వి.సుబ్బా రెడ్డి అన్నారు. మద్దిలపాలెం, కృష్ణా కాలేజ్ రోడ్డు, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాయంలో వై.యస్.రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కేక్ కటింగ్, రక్తదాన, కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పరితపించిన గొప్ప వ్యక్తి, ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలని, ప్రతి ఇంట్లో గొప్ప చదువులు చదవాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతో షాలతో ఉండాలని తపించిన మహానేత వైస్సార్ అన్నారు. స్వర్గీయ వైయస్సార్ ప్రజల మనసుల్లో చిరస్థా యిగా నిలిచారన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ తండ్రి బాటలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు మించి నవరత్నాల పేరిట సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనో ్మహన్ రెడ్డి అని అన్నారు. జిల్లా ఎస్.సి విభాగం అధ్యక్షులు బోని శివ రామ కృష్ణ నిర్వహణలో చీరల పంపణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో శాసన మండలి సభ్యులు రవింద్ర బాబు, వరుదు కళ్యాణీ, శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ రావు (అవంతి), తిప్పల నాగి రెడ్డి, మాజీ మంత్రి వర్యులు పసుపులేటి బాలరాజు, మాజీ శాసన సభ్యులు ఎస్.ఎ.రెహ్మాన్, కుంభా రవి బాబు, తైనాల విజయ కుమార్, చైర్మన్లు కోలా గురువులు, సీతంరాజు సుధాకర్, సుజాత సత్యనారాయణ, సుజాత నూక రాజు, మాధవి వర్మ , పళ్ళ చిన్న తల్లి, జోనల్ ఇన్ ఛార్జ్ అల్లంపల్లి రాజబాబు, పీలా వెంకట లక్ష్మి, జానకి రామ్, బొల్లవరపు జాన్ వెస్లీ, చొక్కాకుల లక్ష్మి వెంకట్రావు , సన్నీ కృష్ణ (ఆల్ఫా కృష్ణ), కొల్లి సింహాచలం, జోన్ అనుబంధ ఇన్ చార్జ్ (విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలు) చొక్కాక్కుల వెంకట రావు, పీలా వెంకట లక్ష్మి, అల్లంపల్లి రాజు బాబు, డా.తుల్లి చంద్ర శేఖర్ రావు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

పోరాటాలతోనే విశాఖ ఉక్కు పరిరక్షణ సాధ్యం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : పోరాటాలతోనే విశాఖ ఉక్కు పరిరక్షణ సాధ్యం అని పోరాట కమిటీ ప్రతినిధి జె.రామకృష్ణ అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు 877వ రోజుకు చేరాయి. ఈ దీక్ష లో ఆర్. ఎం. హెచ్. పి, ఏసివిఎస్, హెచ్.ఆర్ విభాగ కార్మికులు పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి పోరాట కమిటీ ప్రతినిధి జె. రామకృష్ణ మాట్లా డుతూ విశాఖ ఉక్కు పరిరక్షణకు మనం రాష్ట్ర వ్యాప్తంగా చేయతలపెట్టిన ఐక్య ఉద్యమాలతోనే కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎదుర్కోవచ్చని అన్నారు. గత తొమ్మిదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ పరిశ్ర మలను నిర్వీర్యం చేస్తూ, వాటిని కార్పొరేట్ పెద్దలకు కట్టపెట్టేందుకే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. విశాఖ ఉక్కును నిర్వీర్యం చేసేందుకే సొంత ఇనుప గనులు కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరో పించారు. ఈ విధానాలకు కేంద్రం భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల పరి రక్షణకు మద్దతు ఇచ్చే పార్టీలను 2024 లో గెలిపించుకుంటే ప్రభుత్వ రంగ పరిశ్రమలను మరియు కార్మిక హక్కులను రక్షించుకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ దీక్షలో పోరాట కమిటీ ప్రతినిధులు జి.జయ, బి.ఎన్. రాజు, డిఎస్వి ఎస్ శ్రీనివాసరావు, వై.వి. రమణ మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

గీతం డిగ్రీ, పిజి కోర్సుల ప్రవేశాలకు 9న కౌన్సిలింగ్

విశాలాంధ్ర - మధురవాడ : గీతమ్ డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న డిగ్రీ మరియు పిజి కోర్సులలో ప్రవేశాలకు గాను జులై 9వ తేదీన గీతం విశాఖ ప్రాంగణంలో అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.ఎస్.రావు తెలిపారు. గీతంలో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఆర్కిటెక్చర్, మెడికల్, పారామెడికల్, ఫార్మశీ, నర్సింగ్, ఫిజియో థెరిపి వంటి వృత్తి విద్యాకోర్సులతో పాటు బిఎస్సి, బిఎ, బికామ్ వంటి డిగ్రీ కోర్సులకు ఈ అడ్మిషన్ కౌన్సి లింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్మీడియట్ తత్సమాన కోర్సులు పూర్తి చేసిన వారికి బిఎస్సీ బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, స్టాటస్టిక్స్, బిసిఎ, ఫిజియోథెరిపి, బిఫార్మశీ తో పాటు బిఎ ఎల్ఎల్బి, బిబిఎ, బిఎ లో ఎకనామిక్స్, హిస్టరి, ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్, సోషియాలజి కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు పారా మెడికల్ కోర్సులైన ఆప్టోమెట్రి, మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ, ఎమర్జెన్సి మెడికల్ టెక్నాలజీ, రీనల్ దయాలసిస్ టెక్నాలజీ కోర్సులకు ప్రవేశాలు కల్పిస్తున్నా మన్నారు. డిగ్రీ తత్సమాన అర్హత గల వారికి ఎమ్మెస్సీ డేటా సైన్స్, బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైక్రోబయాలజీ, కెమిస్ట్రీ కోర్సులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆదివారం జరిగే ప్రవేశాల కౌన్సిలింగ్‌కు నేరుగా హజరు కావచ్చునని సూచించారు.

అపరిచితుల పట్ల బాలలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - మల్కాపురం : బాలలు అపరిచితులను లిఫ్ట్ అడగకూడదని, వారిచ్చిన తిను బండారాలను తినకూడదని, ఎటువంటి ఆకర్షణలకు లొంగకూడదని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక బుచ్చిరాజుపాలెం లోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో విద్యార్థులకు నిర్వహించిన పోక్సో చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ఆమె ప్రసంగిస్తూ- తల్లితండ్రులు ఇద్దరూ ఉద్యోగస్తులు కావడం వల్ల పిల్లలు ఒంటరిగా ఉండవలసి రావడం, పాఠశాలకు వివిధ వాహనాల్లో వెళ్ళవలసి రావడం, ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలు, సమాజంలో నైతిక విలువలు తగ్గడం మొదలైన కారణాలవల్ల బాలలపై లైంగిక హింస పెరుగుతోందని ఆమె అన్నారు. నేరం యొక్క తీవ్రతను బట్టి మరణశిక్ష వరకు ఈ చట్టంలో అవకాశం ఉందని, అందువల్ల అంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన స్కూలు ప్రిన్సిపాల్ సిస్టర్ బెల్సీ మాట్లాడుతూ- బాలలే దేశ సంపద అనీ,వారిని రక్షించుకోవడం మన బాధ్యత అని అన్నారు. సమావేశంలో పలువురు సిస్టర్స్, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో బాలబాలికలు పాల్గొన్నారు. అనంతరం భాగ్యలక్ష్మిని ఉపాధ్యాయులు అభినందించారు.

రైల్వే పనుల పరిష్కారానికి కృషి : డీఆర్ఎం అనూప్

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో రైల్వే పనుల పరిష్కారానికి ఎమ్మెల్యే గణబాబు తీవ్ర కృషి చేస్తున్నారు. అందులో భాగంగా డీఆర్ఎం అనూప్ శత్పతికి సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి చేస్తూ వచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే గణబాబు, డీఆర్ఎం. అనూప్ శత్పతి సంయుక్తంగా వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. పలు సమస్యల్ని ప్రస్తావించగా డీఆర్ఎం సానుకూలంగా స్పందించారు. త్వరలోనే పనులకు శ్రీకారం చుడతామని.. ఇచ్చారు. గవర కంచరపాలెం - చాకలిగడ్డ ప్రాంతాల మధ్య ఉన్న రైల్వే ట్రాక్ క్రాసింగ్ వల్ల ఎంతో మంది ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తించారు. దీంతో రైల్వే ట్రాక్ కింద పాదచారుల సౌకర్యార్థం మదులను నిర్మించాలని (ట్రాక్ దాటేందుకు వీలుగా) ఎమ్మెల్యే గణబాబు ప్రతిపాదించారు. అదే విధంగా రైల్వే ట్రాక్ మీదుగా రాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కూడా గణబాబు. విజ్ఞప్తి చేశారు. అందుకు డీఆర్ఎం స్పందిస్తూ వర్షాల నేపథ్యంలో నీటి ప్రవాహాన్ని పరీక్షించి త్వరలో పరిష్కారం దిశగా పని చేస్తామని హామీ ఇచ్చారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణమే సమస్యకు పరిష్కారంగా తేల్చారు.

చందాలు వేసుకొని మెయిన్ రోడ్డు నిర్మిస్తాం : మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత

విశాలాంధ్ర - పాయకరావుపేట : నిధులు తీసుకొస్తే మెయిన్‌రోడ్డు విస్తరణ చేయడం చేతకాని వైసీపీ ప్రభుత్వానికి 10రోజులు సమయం ఇస్తున్నామని ఆతర్వాత కూడా రోడ్డు వేయకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చందాలు వేసుకొని మెయిన్‌రోడ్డు నిర్మి స్తామని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత తెలిపారు. స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ వర్షం వస్తే మెయిన్‌రోడ్డులో స్విమ్మింగ్ పూల్స్ దర్శనమిస్తున్నాయని ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు తెలియదా అని ప్రశ్నించారు. మెయిన్‌రోడ్డు నిర్మాణం జరగక ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో ఎమ్మెల్యేకి, ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. రూ.2కోట్లతో అతిథిగృహం నిర్మిస్తే కనీసం రూ.2లక్షలు ఖర్చు పెట్టి విద్యుత్ మీటరు వేయించుకోలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని విమర్శించారు. నియోజకవర్గంలో కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానిదైతే, తీసుకొచ్చిన నిధులు వెనక్కు వెళ్లేలా పరిపాలన చేసిన ఘనత వైసీపీ ప్రభుతానిదని వంగలపూడి అనిత విమర్శించారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు పెదిరెడ్డి నాగ వెంకటరమణ, కీర్తి సీతారాం, వల్లా విలియంకేరి, వేములపూడి అప్పారావు, దువ్వి శ్రీనివాస్, బోడపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల పనితీరు మెరుగునకు కృషి చేస్తా



విశాలాంధ్ర - కే కోటపాడు : మండలంలోని పాఠశాలల పనితీరును మెరుగు పరిచి విద్యా ప్రమాణాలకు కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల విద్యాశాఖ అధికారి 1 కూని రెడ్డి సత్య నారాయణ తెలిపారు. శనివారం ఆయనను పలువురు ఉపాధ్యాయ సంఘం నాయ కులు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలో ఇద్దరు విద్యాశాఖ అధికారులను ప్రభుత్వం నియ మించింది అన్నారు. ప్రభుత్వ విధానాల ప్రకారం ఇద్దరం అంగీకారంతో పనిచేస్తామని, ఉపా ధ్యాయ సంఘం నాయకులు తమకు సహకారం అందించాలని కోరారు. అభినందనలు తెలియజేసిన వారిలో మండల విద్యాశాఖ అధికారి 2 డివిడి ప్రసాద, ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు సూరెడ్డి శ్రీను, పిఆర్‌టియు అధ్యక్షుడు పోతల నాయుడు, యుటిఎఫ్ అధ్యక్షుడు రాజా వంతులు సురేష్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

24 కేజీల గంజాయితో ముగ్గురు అరెస్టు

విశాలాంధ్ర - నర్సీపట్నం : అక్రమంగా తరలిస్తున్న 24 కేజీల గంజాయిని పట్టుకొని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నర్సీపట్నం ఏఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా తెలిపారు. నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గొలుగొండ ఏఎస్సై ఎస్.పూర్ణచంద్రకు వచ్చిన సమాచారం మేరకు ఏటిగైరంపేట వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా చింతపల్లి మండలం బైలుకించంగి గ్రామానికి చెందిన బాపని రవి కుమార్(27) ఒరిస్సా రాష్ట్రం రాళ్లగెడ్డ గ్రామం వద్ద తనకి తెలిసిన వారి పాడు భూముల్లో గంజాయి పండించి తానే అమ్ముతూ ఉండేవాడు. అదే ఈ నెల 7న సత్యసాయి జిల్లా బసవన్నపురం గ్రామానికి చెందిన ఎన్నికగారి చైతన్యకుమార్, కురువ శంకరయ్యలకు గంజాయి అమ్మి ఆ గంజాయిని తన మోటారు సైకిల్ పై అక్రమంగా రవాణా చేస్తుండగా ఏటిగైరంపేట వద్ద అరెస్టు చేశామన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకొని. ముగ్గురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని, వారి వద్ద ద్విచక్ర వాహనాన్ని, రెండు సెల్ ఫోన్లు సీజ్ చేయడం జరిగిందన్నారు. యువత మాదక ద్రవ్యాల వైపు, గంజాయి వైపు వెళ్లకుండా ఉండాలని, అలా వెళితే వారిపై పిడి యాక్టు కేసులు పెడతామని హెచ్చరించారు. నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలో గంజాయి నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. గంజాయి బానిస అయిన వారికి ప్రభుత్వం డి అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేశారన్నారు. మరింత నిఘా పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ రమణయ్య, గొలుగొండ ఎస్సై నారాయణరావు పాల్గొన్నారు.

తెలుగువారి హృదయాల్లో చిరస్మరణీయుడు వైఎస్సార్

విశాలాంధ్ర - భీమిలి : ఈరోజు మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారు 73 వ జయంతి సందర్భంగా భీమిలి పాత బస్టాండ్, చిన్న బజారు, తోట వీధి లో ఉన్నటువంటి వైయస్సార్ విగ్రహాలకి భీమిలి జీవీఎంసీ 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నరసింగరావు ఆధ్వర్యంలో పూల మాలలతో ఘనంగా నివాళులర్పించి తదుపరి భీమిలి గవర్నమెంట్ హాస్పిటల్లో రోగులకు రొట్టెలు, పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు భీమిలి 3వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు కన్వీనర్ల ఇన్చార్జ్ గుండాసు మధు నాయుడు,శ్రీ నూకాలమ్మ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వాసుపల్లి కొండబాబు, మాజీ కౌన్సిలర్ కదిరి ఎల్లాజీ, మైలపల్లి లక్ష్మణరావు, పాసిస్వర్ణలత, ప్రధాన కార్యదర్శులు పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, ఎర్నింటి అచ్చిబాబు, యువజన, బీసీ సెల్, ఎస్సీ సెల్, దివ్యాంగులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ముక్కి కృష్ణ, కోంద్రు రామసూరప్పుడు,బోని శ్రీను, షేక్ బషీర్, నాయకులు బాకీ రమణారెడ్డి, గోరపల్లి సన్యాసిరావు, వాసుపల్లి ఎల్లాజీరావు,చెల్లూరి గౌరీ నాయుడు, కర్రోతు నాగేంద్ర కుమార్, బోని సంజీవరావు, కంటుభుక్త ముత్యాలరావు, వాడమొదల జగ్గారావు,ప్రగడ చంటి, ఎచ్చర్ల హరి, రాకోత్ నర్సింగ్, గేదెల సత్యనారాయణ ,మహమ్మద్ అస్లాం, భాష, వాసుపల్లి ఎల్లాజీ, పీతల శంకర్రావు, వాసుపల్లి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 89, 91,92,98 వార్డుల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు అభిమానులు, కార్యకర్తలు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. 92 వ వార్డు పద్మనాభ నగర్ లో స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 74 వ జయంతి సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ , జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కర రావు, 98వ వార్డుల్లో ఎర్ర వరం బాబు. బృందం వై స్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు రొట్టెలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యని అందించినటు వంటి గొప్ప నాయకుడని అంతేకాకుండా ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేద ప్రజలందరికీ కార్పొరేట్ వైద్యం మరియు 108 ద్వారా మారుమూల ప్రాంతాల నుండి సులభతరంగా హాస్పిటల్ కి చేర్చే విధంగా ఆయన చేసిన సంస్కరణలు చరిత్రలో నిలిచిపోతాయని అంతటి మహా నాయకుడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు.

యస్. రాయవరం : వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రం స్వర్ణ యుగముగా తయారైందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు పేర్కొన్నారు. శనివారం ఎస్. రాయవరం గ్రామంలో వైయస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరవలేనియని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించడం జరిగిందని అన్నారు. అదే తరహాలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రతి కార్యకర్త గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాకర దేవి, ఎంపీపీ కోన లోవ లక్ష్మి వైస్ ఎంపీపీ అప్పన్న, వైఎస్ఆర్ పార్టీ మండల కన్వీనర్ కొణతాల శ్రీనివాసరావు, వైసీపీ సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, మాతా గురునాథరావు, అల్లాడ నాగరాజు, రామచంద్ర రాజు, పుట్టా సుధాకర్, మధు వర్మ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పెందుర్తి : మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరనీయుడిగా నిలిచిపోయారని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ అన్నారు. జీవీఎంసీ 96వ వార్డు వైసీపీ అధ్యక్షుడు దాడి ఉమామహేశ్వరావు అద్వర్యంలో వైఎస్సార్ 74వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పెందుర్తి కూడలిలో గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించిన వైసీపీ నేతలు ఆయన అందించిన సేవలను కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం తపన పడిన రాజశేఖర్ రెడ్డిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో యువజనకాంగ్రెస్ నాయకుడిగా, ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో ఎమ్మెల్యేగా పని చేయడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నగర అధికార ప్రతినిధి యతిరాజుల నాగేశ్వ్రావు, మండలపార్టీ అధ్యక్షుడు నక్క కనకరాజు, ఎంపీపీ నాగమణి, వైస్ ఎంపీపీ చిరికి దేముడు బాబు, జడ్పీటీసీ దేవి కనకరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ కోడిగుడ్ల దేవిసాంబ, పిఏసిఎస్ చైర్మన్ శరగడం నరసింహమూర్తి, వైసీపీ నాయకులు భైలపూడి భగవాన్ జయరామ్, గొర్లె రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సిటీ : పేదలకు ఖరీదైన వైద్యం, ఉన్నత విద్యను ఉచితంగా చేరువ చేసిన వ్యక్తిగా వై.ఎస్ రాజశేఖర రెడ్డి చిరస్థాయిగా చరిత్రలో నిలుస్తారని టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి అన్నారు. వై.ఎస్.ఆర్ జయంతిని పురస్కరించుకుని ఏయూలో నూతనంగా ఏర్పాటు చేసిన వై.ఎస్.ఆర్ కాంస్య విగ్రహాన్ని శనివారం ఉదయం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పేదవాడికి ప్రభుత్వం అండగా నిలవాలని మహానేత వైఎస్ఆర్ చెప్పారని, దానికి నేడు ఆయన తనయుడు ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి మరింత ముందుకు తీసుకువెళుతూ సంక్షేమాన్ని ప్రతీ ఇంటికీ అందిస్తున్నారన్నారు. దేశంలో ఎవ్వరూ అందించని విధంగా సంక్షేమం, ప్రజలకు అందించిన సేవలు కారణంగా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ చిరస్థాయిగా నిలచిపోయారున్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆకస్మిక మరణం తరువాత ఏయూ ఉద్యోగులు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా వెంటనే రాష్ట్రంలోనే తొలి విగ్రహాన్ని ఏయూలో ఏర్పాటు చేసామన్నారు. నేడు మాజీ ఎమ్మెల్సీ ఎన్.శేషారెడ్డి సహకారంతో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసామన్నారు. తండ్రిని మరపించే విధంగా నేడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్. శేషా రెడ్డి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, కుంభ రవిబాబు, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, పెద్ద సంఖ్యలో ఏయూ ఆచార్యులు, పరిశోధకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షోభంలో 640 పంచాయతీలు : బుద్ధ నాగ జగదీశ్వరరావు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : వాలంటరీ వ్యవస్థలను ప్రోత్సహించడానికి పంచాయతీలను వైసీపీ ప్రభుత్వం అనకాపల్లి జిల్లాలో 640 గ్రామ పంచాయతీలను సంక్షోభంలో ముంచిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డి ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. అనకాపల్లి జిల్లాలో 640 పంచాయతీలకు 21-22 15వ ఆర్థిక సంవత్సర నిధులు 16,72,51,824 ప్రభుత్వం కేటాయిస్తూ విద్యుత్ చార్జీలకు పంచాయితీ బకాయిలను వసూలు చేసుకోవడానికి ఉత్తర్వులు ఇచ్చారని, ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులు వార్డు సభ్యులను వైసిపి ప్రభుత్వం బిచ్చగాళ్లు చేసిందని పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వలేక ఇలా ప్రజల నుండి చేతులు చాచి బిచ్చం ఎత్తుకొని వారికి జీతాలు ఇస్తున్నారని, ఇటువంటి పరిస్థితుల్లో గ్రామాల అభివృద్ధి చెయ్యలేక, సర్పంచులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. అలాగే 2022- 23 15వ ఆర్థిక సంఘం నిధులు 988 కోట్లు కేంద్రం విడుదల చేయగా 250 కోట్లు కోతల విధించి 738 కోట్లను విడుదల చేస్తామని పంచాయతీల పంచాయతీల విద్యుత్ బకాయిలకు జమ చేసుకోమని విద్యుత్ శాఖకు ఉత్తర్వులు ఇచ్చారని ఈ నిధులు గురించి వైసీపీ సర్పంచులు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడించడంతో నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు నిధులను కరెంటు చార్జీలకు జమ చేసుకోమని చెప్పడం జగన్ రెడ్డి పంచాయతీలను నిర్వీరం చేస్తున్నారని 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల అభివృద్ధి నిమిత్తం కేంద్ర ప్రభుత్వం 14,15 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులు అన్నింటిని జగన్ రెడ్డి తన స్వలాభం కోసం నిధులను దారి మళ్లించి పంచాయతీల అభివృద్ధిని కుంటుపరిచారని నాగ జగదీష్ మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో పంచాయతీ సర్పంచులు చౌడువాడ సర్పంచ్ దాడి ఎరికి నాయుడు వెదురుపత్తి సర్పంచ్ కొయ్యు శ్రీనివాస్ ఆవరాజ్యం సర్పంచ్ వియ్యపు నానాజీ పోతిరెడ్డి పాలెం సర్పంచ్ ఇతనిశెట్టి సన్యాసి నాయుడు. జంపాల సర్పంచ్ దేవకీ నాయుడు చోడవరం మండలం రాయపు రాజుపేట సర్పంచ్ బొడ్డెడ రాము నాయుడు.రాంబిల్లి సర్పంచ్ యనమరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేసిన తమను విస్మరించడం పార్టీ పెద్దలకు తగదు

విశాలాంధ్ర - చింతపల్లి : వైకాపా ఆవిర్భావం నుంచి మన్యంలో పార్టీ బలోపేతానికి కృషిచేసిన తమవంటి సీనియర్ లను విస్మరించడం పార్టీ పెద్దలకు తగదని ఆ పార్టీ అరకు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ జల్లి హలియా రాణి దంపతులు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని స్థానిక వెనుకబడిన తరగతుల ఆశ్రమ వసతి గృహంలోని విద్యార్థులతో కలిసి వారు కేక్ కట్ చేసి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన నాలుగేళ్లుగా ఎన్నో ఫ్లెక్సీలు వెలిశాయని, వాటన్నింటిలో ప్రోటోకాల్ పాటించలేదని పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ స్పందన లేదన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లోనూ తమను తొలగించడం గ్రూపు రాజకీయాలను ప్రోత్స హించడమే మన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి జండా మోయడమే గాక, పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు అహర్నిశలు శ్రమించిన తమను విస్మరించడం పార్టీ పెద్దలకు తగదన్నారు. గడచిన మూడేళ్లుగా అటు ఫ్లెక్సీలలో గాని, ఇటు కార్యక్రమాలలో గాని తమకు సముచిత స్థానం ఇవ్వకుండా గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసం అన్నారు. తాను పార్టీలోకి తీసుకు వచ్చిన వాళ్లే పదవులు దక్కాక తమను పక్కన పెట్టే ప్రయత్నం చేయడం బాధిస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలం వరకు అంతా బాగానే ఉన్నా, ఆ తర్వాత కాలంలో ఫ్లెక్సీలలో కానీ, శిలాఫలకాల్లో కానీ, సమావేశాలకు కానీ, కార్య క్రమాలకు కానీ తమను ఆహ్వానించ కుండా అవమానిస్తున్నారని వారు వాపో యారు. ప్రస్తుతం ఉన్న ప్రజా ప్రతినిధులంతా తన తర్వాతే పార్టీలో సభ్యులయ్యారని, అటువంటి వారే తమను విస్మరి స్తుండడం ఆవేదన కలిగి స్తుందన్నారు. తమను పక్కన పెట్టాలని పార్టీలో పెద్ద కుట్ర జరుగుతుందని, దీన్ని ప్రజలంతా గమనిస్తు న్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇటువంటి కుట్ర రాజకీయాలు చేయడం తగదని, పార్టీలో తమకంటూ అభిమానులు ఉన్నారని, జరుగుతున్న పరిణామాలను త్వరలోనే అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తామని ఈ సందర్భంగా వారు వెల్లడించారు.

ఈనెల 29న విజయవాడలో డీబీపీ రాష్ట్ర సదస్సు

విశాలాంధ్ర - పాయకరావుపేట : దళిత ముఖ్యమంత్రి సాధనకై ఈనెల 29న విజయవాడలో దళిత బహుజన పార్టీ రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. ఈమేరకు సదస్సు కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు ప్రధాన దోపిడి కులాలు పొలిటికల్ పవర్ కోసం ప్రజలు ముందు నాటకాలు ఆడుతున్నారని తెలిపారు. మెజార్టీ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ప్రజలను నమ్మించడానికి కుటిల ఎత్తుగడలు ఆడుతున్నారని తెలిపారు. దళిత బహుజన సమాజానికి అన్యాయం, ద్రోహం జరుగుతుందని అన్నారు. బాధిత దళిత సమాజం నాయకత్వంలో రాజ్యాధికారం సాధన ద్వారానే నిమ్నజాతులకు సామాజిక న్యాయం, విముక్తి ఉంటుందని తెలిపారు. సిఎం పదవి దళిత జాతి సాధించుకోవడం కోసం జరిగే సదస్సును విజయవంతం చేయాలని కృష్ణస్వరూప్ కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు దువ్వాడ దావీదు, పట్టణ అధ్యక్షులు జెక్కల సూరిబాబు, మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు తట్టా శ్రీనివాసరావు, గారా విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహసముదాయంలో మొక్కలు నాటిన చైర్మన్ ప్రసన్న కుమార్

విశాలాంధ్ర - యలమంచిలి : పట్టణ జాతీయ రహదారి పక్కన గల టిడ్కో గృహ సముదాయంలో శనివారం నాడు మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కేక్ కట్ చేసి,అనంతరం పలువురు లబ్ధిదారులకు గృహ రిజిస్ట్రేషన్ పత్రాలు అందించారు. అనంతరం అదే ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా టిడ్కో గృహాలు పొందిన లబ్ధిదారులు తాము ప్రభుత్వం నుంచి సుమారు రూ.10 లక్షల రూపా యల ఆస్తిని పొందినట్లు చెప్పుకోవచ్చని చెప్పుకోవచ్చన్నారు.432 మంది లబ్ధిదారులు నివాసముండబోతున్నందున ఈ ప్రాంత పరిసరాలు అనేక విధాలుగా అభివృద్ధి చెందబో న్నున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ డి.వీరయ్య, టిడ్కో డైరెక్టర్లు మున్సిపల్ వైస్ చైర్మన్లు గుప్తా, నాగేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది,మెప్మా సిబ్బంది కృష్ణవేణి, టిడ్కో లబ్ధిదారులు పాల్గొన్నారు.

రూ.82లక్షలతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని పీఎల్ పురం గ్రామం సమీపంలో ఉన్న మార్కెట్ యార్డులో రూ.82లక్షలతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ భవనాన్ని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, వైసీపీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, జిల్లా ప్రచార కమిటి విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి పల్లెల మణికంఠ స్వామి, ఇసరపు తాతారావు, ఎంపిటిసి కొంతం నరేష్, గారా ప్రసాద్, జగతా శ్రీను, కె.సుందరలత, కేశనకుర్తి సత్తిబాబు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ భార్యపై అసభ్యకర పోస్టులపై సిపికి జనసేన వీర మహిళలు ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : సోషల్ మీడియా వేదిక వైసిపి జనసేన మధ్య పోరు కొనసాగుతూనే ఉంది. ఇటీవల ఫ్లెక్సీలపై ఇరు పార్టీలు ఆందోళనకు దిగిన నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజీనావాపై అసభ్యకర పోస్టులు పెట్టడాన్ని విశాఖలోని జనసేన వీర మహిళలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్న వారిపై, అబద్ధపు ప్రచారాలు చేస్తున్న యూట్యూబ్ ఛానల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కించపరుస్తూ పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని విశాఖ సీపీకి వీర మహిళలు ఫిర్యాదు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో మహిళలకు గౌరవం లేకుండా పోయిందని వీర మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై అసభ్యకర పోస్టింగులు పెట్టడం దారుణమన్నారు. వైసీపీకి సంబంధించిన సోషల్ మీడియా విభాగం మహిళలను కించపరుస్తూ పోస్టింగ్లు పెడుతుంటే సీఎం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వైసీపీ సోషల్ మీడియా ఛానళ్లను బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. అసభ్యకర పోస్టింగులు పెడుతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. అసభ్యకర పోస్టింగ్‌లు పెడుతున్న వీరారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని జనసేన వీర మహిళలు హెచ్చరించారు.

దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు పంపిణీ



విశాలాంధ్ర - నర్సీపట్నం : విభిన్న ప్రతిభావంతులు, వృద్ధులు సహాయక సంస్థ అధ్వర్యంలో శని వారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ క్యాంప్ కార్యాలయంలో 10 మంది వికలాంగులకు మూడుచక్రల బైక్‌లను ఉచితంగా అందచేశారు. ఈ సంస్థ రాష్ట్రచైర్పర్సన్ ముంతాజ్ పటాన్, అనకాపల్లి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ జగదీష్ కూడా హాజరయ్యారు.ఒకొక్కటి లక్ష రూపాయల విలువైన బైక్ లను ఇచ్చారు. ఈ సంద్భంగాచైర్పర్సన్ ముంతాజ్ పఠాన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 1700మంది వికలాంగులకు 170 కోట్ల రూపాయలతో బైకులు అందచేస్తున్నమని చెప్పారు. ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ వికలాంగులైన యువత ఈ బైక్ ల వినియోగంతో తమ అవసరాలు ఉపాధి అవకాశాలు మరింత మెరుగు పరుచుకోవడానికి ఉపయోగపడతాయి అని అన్నారు.ఈ కార్యక్రమం లో నర్సీపట్నం మున్సిపల్ చైర్పర్సన్ సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్‌లు కోనేటి రామకృష్ణ, తమారాన అప్పలనాయుడు, వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు శివ, మాకవరపాలెం మండల నాయకులు వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు వాసు, బాల, ఓ గోవిందు, భద్రాచలం తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకు పోతున్న యునైటెడ్ ఫ్రంట్

విశాలాంధ్ర - మల్కాపురం : హిందూస్థాన్ షిప్ యార్డ్ వర్కర్స్ కో ఆపరేటివ్ త్రిఫ్ట్ మరియు క్రెడిట్ సొసైటీ ఎన్నికలు జూలై 10 వ తేదీన సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్నాయి శనివారం యూని యన్ సభ్యులు పేర్కొన్నారు. ఫలితాలు కూడా అదే రోజు సాయంత్రం వెలువడ తాయని. ఈ ఎన్నికలలో మొత్తం సొసైటీ సభ్యులు 294 మంది ఉన్నారు. ఈ సొసైటీ ని తొమ్మిది జోన్ లుగా విభజించి ప్రతీ జోన్ లో ఒక డైరెక్టర్ ను 294 మంది సభ్యులు ఎన్నుకోవడం జరుగుతుంది. జోన్ లో పోటీ చేసిన సభ్యుడు తప్పనిసరిగా సంభంధిత జోన్ లో సభ్యుడై ఉండాలి. ఈ ఎన్నిక ప్రతీ 5 సంవత్సరాలకు ఒక సారి జరుగుతుంది. గత పది సంవత్సరాల నుండి యునైటెడ్ ఫ్రంట్ వారే గెలుపొందుతూ ప్రస్తుతం కూడా సొసైటీ పై అవగాహనా, అనుభవం ఉన్న యునైటెడ్ ఫ్రంట్ బల పరిచిన అభ్యర్డులు ఉండటంతో గెలుపు సాధించడానికి పూర్తి అవకాశం ఉన్నది తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో సొసైటీ ని అభివృద్ధి పదంలో నడి పించడంతో అత్యధిక మెజారిటీ తో గెలుపొందానికి పూర్తి అవకాశా లున్నాయని సొసైటీ పై అవగాహన లేని వ్యక్తులకు ఓటు వేసి సొసైటీ ని నిర్వీర్యం చేయవద్దని గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి చంటిబాబు, అధ్యక్షులు రమణమూర్తి, యూనియన్ నాయకులు తెలిపారు.

మాన్‌సూన్ క్యాంపెయిన్ ప్రారంభించిన టయోటా కిర్లోస్కర్ మోటార్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : వినియోగదారుల భద్రతకు అమిత ప్రాధాన్యత ఇవ్వడం వారికి ఇబ్బంది లేని ప్రయాణాన్ని నిర్ధారించడంలో భాగంగా విస్తృత శ్రేణి ప్రత్యేక ప్రయోజనాలను అందించడానికి '2023 కోసం మాన్సూన్ ప్రచారాన్ని' టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) ప్రకటించింది. ఈ వర్షాకాలంలో 20 - పాయింట్ల సమగ్ర వాహన ఆరోగ్య తనిఖీ నుండి ఇంటి వద్దనే సేవలు అందించటం వరకూ విస్తృత శ్రేణి సేవలు జూలై నెల మొత్తం దక్షిణాది రాష్ట్రాలలో అందుబాటులో ఉంటాయని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు కేరళ అంతటా ఉన్న టయోటా సర్వీస్ సెంటర్‌లలో వర్తించే ఈ కార్యక్రమం లో అద్భుతమైన ప్యాకేజీలు మరియు ఆఫర్‌లను అందిస్తుందన్నారు. టొయోటా కిర్లోస్కర్ మోటర్ సౌత్ రీజియన్ వైస్ ప్రెసిడెంట్ హెడ్ తకాషి టకామియా మాట్లాడుతూ, "దేశంలో వర్షాకాలం ప్రారంభం కావడంతో, కఠినమైన రహదారి పరిస్థితులు అనూహ్య వాతావరణంలో ప్రయాణించే రోజువారీ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సవాళ్లను అధికమించడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు.

అదనపు నిధులు మంజూరు చేయండి

విశాలాంధ్ర - జీకేవీధి : జీకేవీధి మండలాభివృద్ధికి అదనపు నిధులను మంజూరు చేయాలని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్రని జీకేవీధి ఎంపిపి బోయిన కుమారి, జీకేవీధి సర్పంచులు పోరం అధ్యక్షులు కుందరి రామకృష్ణ విశాఖపట్నంలో జిల్లా పరిషత్ చైర్మన్ కార్యాలయంలో కలిసి కోరారు. జీకేవీధి మండలంలో పలు సమస్యలను వివరించి వాటికి జిల్లా పరిషత్ నుండి నిధులు మంజూరు చేయాలనీ కోరడం జరిగింది. దీంతో జిల్లా పరిషత్ చైర్మన్ వివరించిన సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ కొన్ని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

జెమ్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ మినిస్ట్రీయల్ సర్వీసెస్ వెల్ఫేర్ అసోసియేషన్ టజెమ్స్ ఊ నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగింది. ప్రతి రెండేళ్లకు ఒక్కసారి జరిగే ఎన్నికకు మినిస్ట్రియల్ ఉద్యోగులందరూ సమావేశ మయ్యారు. జీవీఎంసీ మినిస్టర్ స్టాఫ్ నూతన కార్యవర్గం ఎన్నుకునేందుకు ఎలక్షన్ అధికారులుగా ఆడిటర్ సూర్యారావు, జీవీఎంసీ రిటైర్డ్ అధికారి కెఆర్‌కె రెడ్డి వ్యవహరించగా, వారి సమక్షంలో సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు ఎ.అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి ఎ. అప్పలరాజు, ఉపాధ్యక్షులుగా ఎం.రవి, రాజేష్, ట్రెజరీ వి.సన్యాసిరావు (సన్నీ), ఆర్గనైజింగ్ సెక్రటరీ వి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీలుగా వై. శివకుమార్, కె.శివ, ఉమెన్ సెక్రెటరీ గా పి.పద్మజ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలియజేశారు. కాగా జెమ్స్ గౌరవ అధ్యక్షులుగా వామన రావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన జెమ్స్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మాట్లాడుతూ ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ రమేష్, పైడిరాజు, రెవెన్యూ అధికారి బాబురావు, పర్యవేక్షకులు మూర్తి, అప్పారావు, రమణ, నర్సింగరావు, ఈటి శ్రీను, ఆర్‌వి.రమణ, టి ఎస్ ఎన్ రాజు, మినిస్టీరియల్ ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల అభ్యున్నతికి దాతల సహకారం అవసరం

విశాలాంధ్ర - కశింకోట : స్థానిక భవిత కేంద్రంలో సమ్మిళిత విద్య ఉపాధ్యాయులు కొరుప్రోలు వెంకటేశ్వర రావు మాస్టారు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, కీర్తిశేషులు కె.శివకుమార్ మాస్టారు జ్ఞాపకార్థం వారి భార్య సమ్మిళిత విద్య ఉపాధ్యాయిని హెచ్.ఎస్.ఎస్ సూర్యకుమారి 10 వేల రూపాయలు విలువ చేసే బీరువాను బహుకరించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా సమ్మిళిత విద్య సమన్వయకర్త శకుంతల మాట్లాడుతూ, దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వంతోపాటు సమాజంలో దాతలు కూడా సహకరించాలని, అప్పుడే వారు విద్య ఉపాధిలో ముందుంటారని అన్నారు. ఈ బీరువాని బహుకరించిన హెచ్.ఎస్.ఎస్ సూర్యకుమారిని, ఈ భవిత సెంటర్ అభివృద్ధికి కృషి చేస్తున్న కొరుప్రోలు,వెంకటేశ్వరరావు మాస్టర్‌ని అభినందించారు. ఇదే కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్.ఐ.ఇ.పి.ఐ.డి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఫర్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబులిటీస్ వారు అందజేసిన. సుమారు ఒక్కొక్కటి 11 వేలు ఖరీదు చేసే 13 ఎమ్మార్ కిట్స్ ను మండల దివ్యాంగులకు అందజేశారు. ఒక మానసిక వికలాంగునికి వీల్ చైర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఎన్ జడ్పి.హెచ్.ఎస్ ఇంచార్జ్ హెచ్.ఎం ఆచంటి.రవి , నెంబర్ 2 పాఠశాల ఇన్చార్జ్ హెచ్.ఎం రాము నాయుడు, భవిత సెంటర్ ఉపాధ్యాయినులు బి.వి రవణమ్మ, ఎస్.దీప మరియు అంగన్వాడి టీచర్స్ సంతోషి, శ్యామల దివ్యాంగుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి ఆరోగ్యంపై విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర - పెందుర్తి : పాఠశాల విద్యార్థులకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్యశాల, మధురవాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో శనివారం వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక కళాపోటీలు నిర్వహించారు. రంగులు వేయడానికి కళ్ళజోడుతో పాటు వచ్చే డమ్మీ ఫ్రేమ్ లెన్సు విద్యార్థులకు అందించారు. మధురవాడలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఇన్చార్జ్ ఉషా ఆత్మకూరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కళాపోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆసక్తికరమైన కళాకృతులను రూపొందించారు. శంకర్ ఫౌండేషన్ వైద్యులు డాక్టర్ సౌజన్య, డాక్టర్ శ్రావ్య మాట్లాడుతూ ఆధునిక విద్యార్థులు తమ దైనందిన జీవితంలో కంప్యూటర్ పై ఎక్కువుగా పని చేస్తున్నందున వారి కళ్ళు, కంటి ఆరోగ్యం గురించి విద్యార్డులకు ముఖ్యమైన సూచనలు చేసారు. చిత్ర లేఖన రూపాలలో ఒకటైన జెంటాంగిల్ తో ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలో వివరించారు. జయ నరసింహ న్యాయ నిర్ణేతగా వ్యవహరించి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

జేఆర్ మోగా టోర్నీ విజేతగా ములకపల్లి జట్టు విజయం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : గత పది రోజులుగా మండలంలోని జీడి గప్ప పంచాయితీ రాయిగూడెం క్రీడా మైదానం లో నిర్వహించిన జే అర్ మోగా క్రికెట్ టోర్నీ పోటీలు శనివారము ముగిశాయి. ఫైనల్ పోరులో ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలము టేకుపల్లి వి అర్ పురం మండలం ములక పల్లి జట్లు శనివారం తలపడగా ములకపల్లి జట్టు విజేత గా నిలించింది టేకుపల్లి రన్నర్ జట్టుకు 10.000 నగదు సీల్డ్ విజేత జట్టు ములక పల్లి జట్టు విజేత గా నిలవగా వారికీజీడి గప్ప యంపి టి సి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి జీడి గప్ప సర్పంచ్ మూట్లబాలరాజు ఇరు జట్ల కెప్టెన్లు వేట్ల అబ్బాయి రెడ్డి టేకుపల్లి కెప్టెన్ ములక పల్లి కెప్టెన్ గోవర్ధన్ కు మెగా టోర్నీ కప్ ను సీల్డ్ విజేత జట్టుకు 15.000 నగదు వారు అందచేశారు. అనంతరం ఏంపి టి సి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నేడు యువత అనేక చెడు వ్యసనాలకు బానిస అయి వక్ర మార్గాలు వైపి వెళ్లి తమ జీవితాలని నాశనము చేసుకుంటున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాలుగా జీడి గుప్ప పంచాయితీ లో ఇటువంటి క్రీడా పోటీలు పెట్టీ యువతలో దాగి ఉన్న క్రీడానైపుణ్యాన్ని బయట నలుదిశలా చాటి చెప్పాలని వెంకటేశ్వర రెడ్డి యువతకు పిలుపినిచ్చారు. యువత ఇటువంటి ఆటలు అడడం వలన శారీరకంగానూ మానసికంగానూ ఎంతో ఉత్తేజాన్ని ఉల్లాసాన్ని ఇస్తాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు యూత్ నుప మహేష్ ఎన్ కన్నారావు ఎస్ రాజేశ్ పి మురళీ కృష్ణ ఎన్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : ఎంపీపీ శెట్టి నీలవేణి

విశాలాంధ్ర - అనంతగిరి : వైయస్సార్ జయంతి సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ టోర్నీలో విజేతలకు బహుమతి ప్రధానం క్రీడారంగంలో అనంతగిరి మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొని వస్తున్న సూర్యవాణి స్పోర్ట్స్ క్లబ్ కు ఎంపీపీ, శెట్టి నీలవేణి శుభాకాంక్షలు తెలిపారు. దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా రెండు రోజులపాటు అనంతగిరిలో నిర్వహించిన వాలీబాల్ టోర్నీలో గెలుపొందిన జట్టులకు ఎంపీపీ నీలవేణ బహుమతి ప్రధానోత్సవం చేశారు. అల్లూరి జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి వేణుగో పాలరావుతో కలిసి విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని క్రీడలతో పాటు చదువు పైన దృష్టి సారించి గిరిజన యువతి యువకులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు సహకరించాలని నిర్వాహకులు రాజ్ కుమార్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కె రాము కో ఆప్షన్ సభ్యుడు మదీనా,క్లబ్ ప్రతినిధులు రఘు ,చందు భాస్కర్, బాబి ,శ్రీరాములు అరకులోయ క్రీడ పాఠశాల కోచ్ లు చిట్టిబాబు, రాజ్ కుమార్ సీనియర్ క్రీడాకారులు కోనేపు చిట్టిబాబు పాల్గొన్నారు.

ఒత్తిడి స్థాయిల పై సారిడాన్ అధ్యయన నివేదిక వెల్లడి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : భారతదేశంలోని బేయర్స్ కన్స్యూమర్ హెల్త్ డివిజన్ నుండి నంబర్ వన్ తలనొప్పి నివారణ బ్రాండ్ సారిడాన్ తన జాతీయ తలనొప్పి సర్వే యొక్క రెండవ ఎడిషన్‌ను విడుదల చేసింది. ఈ సమగ్ర నివేదిక కోవిడ్ మహమ్మారి అనంతర కాలంలో వ్యక్తులలో పెరుగుతున్న ఒత్తిడిని పరిశీలించింది. విభిన్న భౌగోళికాలు మరియు జనాభాలో తలనొప్పితో దాని సహసంబంధాన్ని అన్వేషించింది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పూర్తి-సేవల మార్కెట్ పరిశోధన సంస్థ అయిన హన్స రీసెర్చ్ చేత నిర్వహించబడిన సమగ్ర నివేదిక, వ్యక్తులు ఎదుర్కొనే ఒత్తిడి స్థాయిలపై సమగ్ర అవగాహనను అందించడానికి భారతదేశంలో 22-45 సంవత్సరాల వయస్సు వర్గాలలోని వ్యక్తులలో లింగం, శ్రామిక వర్గం, వయస్సు మరియు జనాభాతో సహా అనేక రకాల సమన్వయాలను పరిశోధించింది. . ఈ విస్తృతమైన అధ్యయనం 20 పట్టణ, నగరాల నుండి 5,310 మంది స్పందన దారులను కలిగి ఉంది, ఇందులో 15 రాష్ట్రాల్లోని కీలకమైన టైర్ 1 మరియు టైర్ 2 పట్టణాలకు చెందిన వ్యక్తులు కూడా వున్నారు.

వ్యవసాయ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - యలమంచిలి : నకిలీ వ్యవసాయ ఉత్పాదకాలకు అడ్డుకట్ట వేసి, రైతులకు నాణ్యమైన ఎరువులు,విత్తనాలు, పురుగు మందులు అందించేందుకు నియోజకవర్గ స్థాయిలో రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు సుమారు రూ.82 లక్షల రూపాయలతో వైఎస్సార్ సమగ్ర వ్యవసాయ ప్రయోగశాలను నిర్మించినట్లు యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అన్నారు.శనివారం నాడు నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి జాతీయ రహదారి పక్కన నిర్మించిన ఇంటిగ్రేటెడ్ అగ్రీ ల్యాబ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టుందన్నారు. గతేడాది ఖరీఫ్ సీజన్‌లో ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన యలమంచిలి మండలం ఏటికొప్పాకకు చెందిన సుమారు 515 మంది రైతులకు తక్కువ దిగుబడి ఆధారంగా పంట భీమా నగదు జమ రూ.38.97 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే, మాజీ డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోదెపు గోవింద్, జెడ్పిటిసి సంధ్యారాణి చేతుల మీదగా రైతులకు అందజేశారు. అనంతరం మండల వ్యవసాయాధికారి విశాలాంధ్రతో ఫోన్ లైన్లో మాట్లాడుతూ ఇక్కడి వ్యవసాయ ప్రయోగశాలలో విత్తన నాణ్యత పరీక్షలలో భాగంగా మొలక శాతం,తేమ శాతం,భౌతిక స్వచ్ఛతలను, ఫర్టిలైజర్ (ఎరువులు) నాణ్యత పరీక్షలో భాగంగా నత్రజని, భాస్వరం, పోటాష్, బోరాన్, సల్ఫర్ మోతాదుల పరీక్షలను చేస్తారని ప్రస్తుతానికి పురుగు మందుల నాణ్యత పరీక్ష ఇక్కడ అందుబాటులో లేదని అవి రీజనల్ కోడింగ్ కేంద్రాల ద్వారా చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ,ఎంపీపీ బోదెపు గోవింద్, జెడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి,వైస్ ఎంపిపి రాజాన శేషు,వైసిపి పట్టణ, రూరల్ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, కొల్లి త్రినాథ్, మండల వ్యవసాయ అధికారులు రొనంకి రవి ప్రకాష్, మోహన్ రావు, శంకర్, గోవింద్, ఎఈఓ దేవుడు, నూకరాజు తదితరులున్నారు.

రైల్వే అండర్ పాత్ వే నిర్మాణం పనుల పరిశీలన

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : జీవీఎంసీ 88వ వార్డులో కాపు జగ్గరాజుపేట రైల్వే అండర్ పాత్‌వే నిర్మాణం పూర్తయిన సందర్భంగా సందర్శించడానికి కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు శనివారం సందర్శించారు శరవేగంతో పెరుగుతున్న ఈ ప్రాంతంలో నివాసకులకు విజ్ఞాన్ విశాఖ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు కు ట్రెన్స్ రాకపోకలు వల్ల టైం వేస్ట్ కాకుండా వారి సౌలభ్యానికి అండర్ పాత్ వే నిర్మాణం చేయాలని వాల్తేరు డిఆర్ఎంకి వినతి పత్రం ఇవ్వగా వారు సర్వే చేసి ఎట్టికేలకు పాత్ వే నిర్మాణం చేపట్టడం వల్ల డిఆర్ఎంకి కృతజ్ఞతలు తెలియజే స్తున్నానని కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విశాఖ పార్లమెంటరీ టిఎన్టియుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గొల్లజగ్గరాజుపేట ఎస్ బి టి యల్ సబ్బవరం నరవ నంగినారు పాడు ప్రాంతాల నుండి ఉక్కు ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు అదే విధంగా రాజీవ్ నగర్ ఉక్కు నగరం కూర్మపాలెం వడ్లపూడి ప్రాంతాల నుండి విజ్ఞాన్, విశాఖ ఇంజనీరింగ్ కాలేజీలకు వందలాది మంది విద్యార్థులు రాకపోకలు నిర్వ హణకు ఆ సంస్థలో పనిచేసే వారు టైమింగ్స్ కు రైల్ ట్రాక్ గేటు వల్ల చాలా ఇబ్బంది కలిగేది అండర్ పాత్ వే నిర్మాణం వల్ల ఉద్యోగులు విద్యార్థులు హర్షం ప్రకటించారు. రైల్వే ఉన్నతాధి కారులకు కార్పొరేటర్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు. విశాఖ పార్లమెంటరీ టిడిపి నాయకులు నెల్లి శ్రీనివాసరావు డీవీ అప్పారావు గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ఎవేర్నెస్ అసోసియేషన్ విశాఖ జిల్లా చైర్మన్ మోటూరు వెంకటరమణ ఉక్కు ఇంటెక్ నాయకులు మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గిరి గ్రామాల్లో ముమ్మరంగా వరి ఆకుతీత పనులు

విశాలాంధ్ర - అరకులోయ : పాడేరు ఏజెన్సీ అరకు లోయ మండలంలో 14 పంచాయతీ పరిధిలో వరి ఆకుతీత పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా ఈ ప్రాంతంలో కుండపోత వానలు కురుస్తుండడంతో గిరి రైతులు పొలం పనులలో బిజీగా మారి పోయారు. భారీ వర్షాలకు పొలాలు నీటితో నిండిపోతుండడంతో వరి ఆకుకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఉండేంద ుకుగాను రైతులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే ఆకుతీత పనులు పూర్తి కావలిసి ఉనప్పటికీ ఇటీవల వరకు వర్షాలు పడకపోవడంతో ఆకు పెరిగేందుకు అవకాశం లేకపోవడంతో గిరిజనులు వేచి చూశారు. గత పక్షం రోజులుగా అడపాదడపా గత ఐదు రోజులుగా భారీగా వానలు కురవడంతో గిరి రైతులు ఆకుతీత పనులను ప్రారంభించారు. ఆకుతీస్తూ వాటిని కట్టలు కట్టలుగా కడుతూ పొలంలోనే నీరు నిలువ లేని ప్రదేశాల్లో ఉంచుతున్నారు. వర్షాలు తగ్గిన తర్వాత వరి నాటు పనులలో గిరి రైతులు నిమగ్నం కానున్నారు. సకాలంలో వానలు కురవకపోయినా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు పంటలకు మేలు చేస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం అరకులోయ మండలంలో ఏ గ్రామానికి వెళ్ళిన గిరిజనులు ఆకుతీత పనులు బిజీగా పనుల్లో కనిపిస్తున్నారు. ఒకపక్క ఆకుతీత పనులు చేపడుతుండగానే మరొకక పలు పంచాయతీ పరిధిలో వివిధ కూరగాయల సాగు కూడా గిరి రైతులు చర్యలు చేపడుతున్నారు. ఈ వర్షాలు కూరగాయల సాగు కూడా అనుకూలమని వ్యవసాయ నిపుణులు చెబుతుండడంతో తమ ప్రాంతాలలో భూమి సారతంబట్టి ఏ పంటలు బాగా పండుతాయో ఆ పంటలను పండించేందుకు గిరి రైతులు సిద్ధం అవుతున్నారు. ఇటువంటి తరుణంలో వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది గిరి గ్రామానికి వెళ్లి రైతులకు తగు సలహాలు సూచనలు అందజేసి ఈ సీజన్లో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఏ పంటలు పండిస్తే లాభదాయకంగా ఉంటుందో తెలియజెప్పి చైతన్యవరచాలని గిరిజనులు కోరుతున్నారు. అదే విధంగా ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : కోరాడ రాజబాబు

విశాలాంధ్ర – భీమిలి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అడుగులు వేయాలని భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అన్నారు.శనివారం సాయంత్రం భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అధ్యక్షతన యూనిట్ ఇంచార్జ్ లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కోరాడ రాజబాబు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు జరిగినా అన్ని విధాలుగా మనం ముందు జాగ్రత్తతో ఉండాలని కోరారు. ప్రతీ బూత్ స్థాయిలో ఓటర్ల లిస్టును పరిశీలన చేసి గతంలో ఉన్న ఓటర్లు పేర్లు ఉన్నాయో.. లేవో పరిశీలన చేయాలని అన్నారు. కొత్త ఓటర్లు ఎవరివైనా నమోదు చేయవలసి ఉంటే ప్రతీ కార్యకర్త బాధ్యతతో దగ్గర ఉండి నమోదు చేసే విధంగా అడుగులు వేయాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ 2024 లో జరుగు ఎన్నికలు ప్రతీ ఆంధ్రుడుకి చాలెంజ్ విషయమని అన్నారు. మన భవిష్యత్తుకు పునాది అని అన్నారు. వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలు విసుగెత్తి ఉన్నారని అన్నారు. ఎక్కడ ఓటమి పాలవుతామో అనే భయంతో తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓటర్లను తొలగించే ప్రక్రియకు వైకాపా ఐ ప్యాక్ టీమ్ రెడీ అయిందని, దానిని తిప్పి కొట్టేవిధంగా ఇప్పటినుండే ఆలోచనతో అడుగులు వేయాలని అన్నారు. అందువలన ఓటర్ల లిస్టును పరిశీలించి తొలగించిన ఓటర్లను నమోదు చేయడం, వేరే బూత్ కి మారిన ఓటర్లను గుర్తించడం చేయాలని అన్నారు. ఈ ఆరు నెలలు యుద్ధ ప్రాతిపదికన మనం కలసికట్టుగా పనిచేయాలని, తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించేటంతవరకు అందరం కలసి కృషి చేద్దామని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో భీమిలి 3వ వార్డు ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కొక్కిరి అప్పన్న, పైడిపల్లి నర్సింగరావు, మట్టా కొండ, కందుల సుందర్ రావు,సత్తరవు శివ, వాడమొదలు రాంబాబు, లక్ష్మణరావు, వాసుపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీపీసీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర – పరవాడ : సింహాద్రి ఎన్టీపీసీ వ్యస్థాపక దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సంస్థ పరిపాలనా భవనం వద్ద ప్రాజెక్ట్ హెడ్ సంజయ్‌కుమార్ సిన్హా జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుత్ ఉత్పత్తి రంగంలో సంస్థ 26 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఉద్యోగుల సహకారంతోనే లక్ష్యాలను అదిగమించి సంస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అందరికృషితో ఎన్టీపీసీకి అనేక అవార్డులు వరించాయన్నారు. గతేడాది అనుకున్న లక్షాలను సాధించినందుకు ఉద్యోగులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వచ్ఛతా పక్వాడా, అంతర్జాతీయ యోగాదినోత్సవ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో వీపీజీ సీజీఎం బి.రామారావు, సీపీజీ సీజీఎం ఎస్ గోవింద రాజన్, ఓఅండ్ ఎం జీఎం డీపీ పాత్ర, దీపికాలేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అంజూ సిన్హా, హెచ్ఆర్ హెడ్ రూమాడిశర్మ, సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ కెవి ప్రభాకర్, సంస్థకు చెందిన వివిధ విభాగాల జీఎంలు, హెచ్‌వోడీలు, అధికారులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర – పద్మనాభం : పెండేటి భూపతి రాజు (బోస్టన్, అమెరికా) గ్లోబల్ ఫౌండేషన్ వారు రేవిడి మరియు పాండ్రంగి గ్రామాలను ఆరోగ్యం, సురక్షిత నీరు, పౌష్టిక ఆహారం అందించాలని దత్తత తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు 08/07/2023 న రేవిడి పిహెచ్‌సిలో ఉచిత కంటి పరీక్ష శిబిరంను గ్లోబల్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి శ్రీనివాస యువజన సేవా సంఘం వారు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది పరీక్షలు చేసుకోగా 12 మందికి కంటి శుక్లాల ఆపరేషన్ అవసరమని వైద్యులు గుర్తించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సౌత్ ఇండియా క్షత్రియ పరిషత్ పెదబాబు హాజరయ్యారు. మిగతా అతిథులుగా మాజీ ఎమ్మెల్యే అప్పల నరసింహరాజు, రేవిడి నాయకులు కోన రమణ, పాండ్రంగి మాజీ సర్పంచ్ పల్లి మహేష్ ,వెంకటరమణమూర్తి రాజు, మజ్జి శంకర్రావు, మల్లపరెడ్డి సత్యం, పాండ్రంగి అప్పలనాయుడు, మరగడ అప్పారావు, దేవుడుబాబు, కొసర అప్పలనాయుడు, అముజురి అప్పారావు, మహంతి శ్రీను, శ్రీనివాస యువజన సేవా సంఘం అధ్యక్షులు పతివాడ ఇంద్రరావు ఉపాధ్యక్షులు మరగడ చిరంజీవి మొదలైన వారు హాజరయ్యారు.

చోరికి పాల్పడిన ఐదుగురు నిందితులు అరెస్ట్ : ఎస్పీ

విశాలాంధ్ర – అరకులోయ : మండలంలోని సుంకరమెట్ట గ్రామంలో గత నెల 10 న అర్ధరాత్రి ఇంట్లోకి దొంగలు చొరబడి చోరీ జరిగిన సంఘటనకు పాల్పడిన నిందితులను ముందస్తు సమాచారంతో స్థానిక సీఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో రాజధాని జంక్షన్ వద్ద ఐదుగురు నిందితులను శనివారం పట్టుకుని అరెస్టు చేసినట్లు ఎస్పి కె ధీర్ రాజ్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో అదుపులోకి తీసుకున్న నిందితులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుంకరమెట్ట కు చెందిన పాంగి సురేంద్ర అనే గిరిజనుడి ఇంట్లో సుమారు 15 మంది దొంగలు చొరబడి ఇంటి లోపల బీరువాలో ఉన్న రూ లక్ష ఇరవై వేలు నగదు తో పాటు రెండు తులాల బంగారాన్ని దోచుకుపోయారన్నారు. ఈ చోరీ ఘటనపై బాధిత గిరిజనుడు పాంగి సురేంద్ర పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమన్నారు. ఇందులో భాగంగా రాజస్థాన్ జంక్షన్ వద్ద ఐదుగురు నిందితులు ఉన్నట్లు ముందస్తు సమాచారం తెలుసుకొని సిఐ ,ఎస్ఐ పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లడంతో పోలీసులను చూసి ఐదుగురు నిందితులు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత వారిని విచారించగా నందుల గంగులు అని నిందితుడు సుంకరమెట్ట పంచాయతీకి చెందిన స్థానికుడు. ఆయన సురేంద్ర వద్ద కోట్లాది రూపాయలు డబ్బులు ఉన్నాయని వాటిని దొంగిలిస్తే భవిష్యత్తులో సంతోషంగా ఉండవచ్చునని భావించి తనకి పరిచయమున్న స్థానికులతో పాటు ఒరిస్సా కు చెందిన వారితో కలిపి 15 మందితో కలిసి ఈ దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో తెలిసిందన్నారు. అర్ధరాత్రి ఇంట్లో చొరబడి ఆయుధాలతో బాధిత ఫిర్యాదారుడు సురేంద్ర తో పాటు వారి కుటుంబీకులపై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేసి ఇంటి బీరువాలో ఉన్న నగదు, బంగారంను దొంగలించి అక్కడి నుంచి పారిపోయినట్లు చెప్పారు. అదుపులోకి తీసుకున్న వారిలో ఒడిస్సా రాష్ట్రం కొరాపుట్ జిల్లాకు చెందిన భగీరధి ఖోసల, పరశురాం ఖార , అరకులోయ మండలం కొత్త బోయగూడ గ్రామానికి చెందిన నందుల గంగులు, అనంతగిరి మండలం ఎగువ శోభ పంచాయతీ హీతగూడ గ్రామానికి చెందిన గెమ్మెలి రంగన్న, అరకులోయ మండలం సుంకరమెట్ట పంచాయతీ బోయగూడా గ్రామానికి చెందిన కుర్ర అప్పారావులు ఉన్నారన్నారు.అదుపులోకి తీసుకున్న ఐదుగురు నిందితుల నుంచి రూ 5000 నగదు తోపాటు అర తులం బంగారం చైను, మూడు ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లు, బొలెరో వాహనాన్ని స్వాధీన పరుచుకుని వారిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించి, పరారీలో ఉన్న మరో 10 మంది నిందితుల కోసం గాలింపు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసును చేదించిన స్థానిక సీఐ రుద్ర శేఖర్, ఎస్సై సంతోషలను, పోలీస్ సిబ్బందిని ఎస్పి అభినందించారు.

పేద,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో – పాడేరు : రైతు దినోత్సవాన్ని పాడేరు లో ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై దివంగత నేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరువు ప్రాంతాలలో వర్షా భావ పరిస్థితులలో పంట నష్టపోవడం జరుగుతుందని, అలాంటప్పుడు డా.వై.యస్.ఆర్ ఉచిత పంట భీమా ద్వారా రైతు పంటకు భీమా కల్పించి, పంటకు నష్ట పరిహారం చెల్లించడం జరుగుతున్నదని, ఇది ముఖ్యమంత్రికి రైతులపై ఉన్న అభిమానానికి నిదర్శనమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జి డా. వై. యస్. ఆర్ ఉచిత పంట భీమా క్రింద జిల్లాలోని 1,623 మంది రైతులకు రూ. 2,50,97,036 ముఖ్య మంత్రి డిబిటి పద్ధతి ద్వారా రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 4,802 మంది రైతులకు రూ. 6.97 కోట్లు లబ్ధి చేకూరిందని వివరించారు.

రైతు బాంధవుడు దివంగత నేత డా. వై.యస్.ఆర్

శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి :

దివంగత నేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్. రాజశేఖర్ రెడ్డి రైతు భాందవుడని, అదే బాటలో తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులకు అండగా నిలుస్తున్నారని పాడేరు శాసన సభ్యురాలు కె. భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. వై ఎస్ ఆర్ జయంతి రోజున రైతు దినోత్సవంగా జరుపుకోవటం అభినందనీ యమన్నారు. ముఖ్యమంత్రి వ్యవసాయానికి పెద్ద పీట వేసి రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారని, సచివాలయ వ్యవస్థ ద్వారా రైతు భరోసా కేంద్రాలు, వ్యవసాయ, ఉద్యాన సహాయకులను నియమించి రైతుకు అన్ని విధాల అండగా ఉన్నారని వివరించారు. రైతులందరూ తప్పనిసరిగా ఇ-క్రాప్ చేయించుకోవాలని, తీసుకున్న రుణాలు తిరిగి సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీలు పొందాలని సూచించారు. వై ఎస్సార్ హయాంలో ఎన్నో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూప కల్పన చేసారని గుర్తు చేసిన ఎంఎల్ఏ జిల్లాలో అవసరమైన చెక్ డ్యాములు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ శతక బుల్లి బాబు, వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ సరస్వతి, ఎంపిటిసి విజయలక్ష్మి, సర్పంచ్, ఎక్స్ ఎంపిపి మంగన్నదొర, జిల్లా వ్యవసా యాధికారి బిఎస్ఎస్ నందు, జిల్లా ఉద్యాన అధికారి రమేష్, పలువురు ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : ప్రజా సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం అని వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని చింతపల్లిలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతపల్లి వచ్చిన ఆమె పాత బస్టాండ్ లోని వైఎస్ఆర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే కార్యక్రమంలో చెరుకుం పాకలు, లోతుగెడ్డ గ్రామాలకు చెందిన 30 మంది ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సమక్షంలో వైకాపా లో చేరారు. వారందరికీ భాగ్యలక్ష్మి పార్టీ కండువాలు వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని, పారిశుధ్య కార్మికులు, నిరుపేదలకు ఆమె చేతులమీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కోరాబ అనూష దేవి ,జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, మండల కన్వీనర్ గుణబాబు, వివిధ పంచాయతీలకు చెందిన సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం : జీవీఎంసీ 87 వ వార్డు వై.సిపి కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్న పాలెం జంక్షన్ స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి వర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర 74వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక వైఎస్ ఆర్సిపి ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు దేవన్ రెడ్డి మాట్లాడుతూ 2004 లో ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజల హృదయాల్లో నిలిచే విధంగా అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల హృదయాల్లో దేవుడిగా నిలిచిన మహానుభావుడు అన్నారు. స్టీల్ ప్లాంట్ నిర్వాహస్తులుకు పర్మినెంట్ ఉద్యోగాలు కాంట్రాక్టు ఉద్యోగాలు 50% తెచ్చే విధంగా పాటుపడిన నిర్వాసితుల గుండెల్లో దేవుడిగా నిలిచాడని ఆయన అన్నారు. 87 వార్డు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కోమటి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు,ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, చిత్రదా రమణ, బోండా గోవిందరాజులు,మార్పు శేషు, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతిని వైఎస్ఆర్ శ్రేణులు మండలంలో ఘనంగా నిర్వహించారు,రాజవొమ్మంగి గాంధీ బొమ్మసెంటర్, అల్లూరి కూడలి వద్ద వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఆయన అందించిన సంక్షేమ పథకాలును,ప్రభుత్వ పాలనను జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు కొనియాడారు, ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు నాగులపల్లి కుసరాజు,ఎంపీటీసీ కనిగిరి గంగాదుర్గ, మండల మహిళా అధ్యక్షురాలు చీడిపల్లి శాంతి కుమారి,మాజీ సర్పంచ్ చీడిపల్లి అప్పారావు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు అనంతరం స్వీట్లు పళ్ళు పంపిణీ చేశారు.

అనంతగిరి : పేదల పెన్నిధి అపర భగీరధులు దివంగత నేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు అనంతగిరిలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు శెట్టి ఆనంద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు విగ్రహానికి పాలాభిషేకం చేసి పార్టీ శ్రేణులు యువకులతో కలిసి ఆయన

విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీపీ శెట్టి నేలవేణి పాల్గొని వైయస్సార్ సేవలను కొనియాడారు రాజశేఖర్ రెడ్డి గారి ఆశయ సాధనకు రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయానికి ప్రతీ కార్యకర్త ఏకమవ్వాలని పిలుపునిచ్చారు ఎవరి సొంత అజెండా వారికి కాకుండా పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా ఒకతాటిపై పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు పాగి అప్పారావు, కో అప్షన్ సభ్యులు షేక్ మదీనా, చైర్మన్ పాడి కృష్ణమూర్తి, నాయకులు శ్రీను, చందు, అప్పలరాజు, వైస్ సర్పంచ్ రాంబాబు, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం : మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో వైసిపి నాయకులు కార్యకర్తలు శనివారం నాడు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేసిన సేవలను పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కందుల బాబ్జీ మండల అధ్యక్షులు కుంజం మురళి వైసిపి నాయకులు గారపాటి మురళి కృష్ణ కట్టా సత్యనారాయణ దేవర కన్నయ్య సర్పంచులు కారం కృష్ణ కొమరం లక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు .

నక్కపల్లి : మండలంలో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శనివారం స్థానిక వైయస్సార్ పార్టీ కార్యాలయం వద్ద వైకాపా నాయకులు వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజవర్గ శాసనసభ్యులు గొల్ల బాబురావు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన తండ్రి బాటలోనే నడుస్తూ పేదల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందే దిశగా నవరత్నాల ప్రవేశపెట్టి అర్హులైన పేదవారికి సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సారీపిల్లివాని పాలెం గ్రామం వద్ద వైకాపా నాయకులు శీరం నరసింహ మూర్తి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాబురావు చేతుల మీదగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల నాయకులు పాల్గొన్నారు

పాయకరావుపేట : దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు పాయకరావుపేట మండలంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పూలమాలలు వేశారు. కేక్ కట్ చేశారు. మిఠాయిలు, ఫలహారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, జడ్పీటీసీ లంకా సూర్య నారాయణ, వైసీపీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, జిల్లా ప్రచార కమిటి విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి పల్లెల మణికంఠ స్వామి, ఇసరపు తాతారావు, ఎంపిటిసి కొంతం నరేష్, గారా ప్రసాద్, జగతా శ్రీను, గెడ్డమూరి శ్రీనివాసరావు, కోడా కోటేశ్వరరావు, యజ్జల సత్యనారాయణ, కేశనకుర్తి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి : పేద, బడుగు, బలహీన వర్గాల వారికి కూడు, గుడ్డ, పని కల్పించడంతో పాటుగా వారి ఆరోగ్య విషయంలో కూడా 108 సేవలు ప్రారంభించి పేద బలహీన వర్గాల ఆశాజ్యోతిగా స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్రెడ్డి నిలిచిపోయారని యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు అన్నారు. శనివారం నాడు మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని పట్టణ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గల కాంస్య విగ్రహానికి పూలమాల వేసి,పేదలకు చీరలు పంపిణీ చేసి వేడుకగా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సరైన రహదారి లేక అనారోగ్యానికి గురైన పల్లె వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో 108 ఏర్పాటు చేసి ఫోన్ చేస్తే ఇంటి వద్దకు వెళ్లి సాధారణ వైద్య సేవలు అందించి ఆస్పత్రికి చేరవేసే విధంగా సౌకర్యాలు కల్పించడంలో దేశంలోనే మొట్ట మొదటి ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి గుర్తింపు తెచ్చుకున్నారని,ఆయన బాటలోనే నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కూడా పేద ప్రజల పాలిట పెన్నిధిగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి పథంలో వెలుగొందు తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోదెపు గోవింద్, జెడ్పిటిసి సంధ్యారాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు,అరేపు గుప్తా,వైసీపీ పట్టణ, రూరల్ పార్టీ అధ్యక్షులు బోద్దపు ఎర్రయ్య దొర,కొల్లి త్రినాథ్,కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు, కో ఆప్షన్ సభ్యుడు దూది నరసింహమూర్తి,వైసీపీ నాయకులు డాక్టర్ త్రినాథ్, గంధం శివ,కస్పా రవికుమార్, పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ : దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను స్థానిక మండల కేంద్రంలో ఎమ్మెల్యే చెట్టి పాల్గొన్న ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలదండలు వేసి నివాళు

లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఎంతో మేలు చేశారన్నారు. వైసిపి పాలనతోనే ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను వారి ఇంటి వద్దనే వెళ్లి అందించడం జరుగుతుందన్నారు. ఈ జయంతిని పురస్కరించుకుని మ్యూజియం వద్ద కిరసాని శ్యామ్ సుందర్ సేవా ఆర్గనైజింగ్ ఆధ్వర్యంలో నిరుపేద గిరిజనులకు రగ్గులు గుడుగులు ముఖ్యఅతిథిగా ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ టి బైరాగిరెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్టీ సెల్ నాయకుడు గంగాధర్ స్వామి, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు , ఏఎంసి డైరెక్టర్ వై ఎస్ ఆర్ సిపి నాయకులు కీరసాని రాందాస్ ,గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ సంఘం నాయకులు కే గంగన్న పాడల్, మాజీ సర్పంచ్ ఎస్ రఘునాథ్ పాల్గొన్నారు.

దుంబ్రిగూడ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను స్థానిక ఎంపీపీ బాకా ఈశ్వరి జెడ్పిటిసి జానకమ్మల ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అరకు ఎమ్మెల్యే శెట్టి. పాల్గున పాల్గొని వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి మండల నాయకులతో తీపిని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి శెట్టి గంగాధర్ స్వామి వైసీపీ మండల నాయకులు సింహాచలం కృష్ణారావు మహిళ నాయకురాలు శాంతి నీలరాణి తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం : దివంగత మహానేత వైయస్. రాజశేఖర్ రెడ్డి తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. వైయస్సార్ 74వ జయంతి వేడుకల్లో భాగంగా శనివారం నర్సీపట్నం తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా గల వైయస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత మహానేత వైయస్.రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను దేశవ్యాప్తంగానే కాకుండా విదేశాల్లో సైతం తెలుగువారు ఘనంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ తమరాన అప్పల నాయుడు, 1వ వార్డు ఇన్చార్జ్ నల్లబెల్లి రామకృష్ణ మున్సిపల్ కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, బయపురెడ్డి చినబాబు, కరసపల్లి నాని, షేక్ రోజు, టౌన్ వైసిపి అధ్యక్షుడు ఏకా శివ, మహిళ విభాగం మున్సిపాలిటీ అధ్యక్షురాలు. గణమ్మ, కార్యదర్శి గంటా లలిత, వైసిపి నాయకులు యాదగిరి శేషు, అన్నపూర్ణ, వరలక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి 74వ జయంతి వేడుకలు సందర్భంగా విశాఖ జిల్లా వైసిపి పార్టీ యూత్ ప్రెసిడెంట్ అయిన ఆళ్ళ శివ గణేష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించి మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఏనాడైతె రాజన్న అభిమానిగా రాజకీయ అరంగ్రేటం చేసిన భీమిలి నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట్ జగన్ రాజన్న ప్రతీ జన్మదినం రోజున ఏదో ఒక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆయనకు ఆనవాయితీ అదే రీతిన ఈరోజు కూడా రక్తదానం చేసిన వెంకట్ జగన్ ఆయనతో పాటు పలువురు రక్తదానం చేయడం జరిగింది. రాజన్నకు మనం అందించే నిజమైన నివాళి ఆయన వారసుడైన జగనన్న కు సైనికులు వలే తోడుండి విజయానికి మాటలు వేయడమే అని ఈరోజు రక్తదానంలో జన్మదిన వేడుకలు లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బింగి హరి కిరణ్ రెడ్డి ,కంటుభుక్త ప్రభాకర్ నాయుడు వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

పరవాడ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను పరవాడలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, పార్టీ సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు స్థానిక సంతబయలు వద్దనున్న వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి పంచారు. వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, సర్పంచ్ సిరిపురపు లప్పల నాయుడు, జిల్లా ప్రధాన కార్యధర్శి చుక్క రామునాయుడు, నాయకులు రెడ్డి శ్రీనివాసరావు, వెన్నెల సన్యాసిరావు, పెదిశెట్టి శేఖర్, బొద్దపు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

వి.మాడుగుల : మండల కేంద్రమైన మాడుగులలో వైయస్సార్ 74వ జయంతి వేడుకలను వైసీపీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాడుగుల ఎంపిపి పెదబాబు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేచి నివాళులర్పించారు. అనంతరం కేకును కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రతి పేదవాడి గుండెచప్పుడుగా వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యడ్ల కళావతి, కుక్కర జగదీశ్వరి, మున్నిషా, బమ్మిశెట్టి శ్రీనివాసరావు, శ్రీనాధు శ్రీనివాసరావు, జవ్వాది వరహాలు, కుక్కర శ్రీదర్, యడ్ల హేమంత్, శీలామంతుల వాసు, ద్రాక్షారపు రామచంద్రరావు, కొట్యాడ భాస్కరరావు, వేమన గణేష్ పాల్గన్నారు. అలాగే కాశీపురం గిరిజన పంచాయతీలో సర్పంచ్ అల్లంగి సంజీవరావు, గౌరీ ఆధ్వర్యంలోనూ వేడుకలు నిర్వహించారు.